13659

శ్రీ

సకిలిశతకము.

ఇది

కాశింకోట నివాసులును

అనకాపల్లి మ్యూనిసిపల్ హైస్కూలు

తెలుగు పండితులు నగు

న్యాసావఝ్ఝల సత్యనారాయణమూర్తిచే

రచింపఁబడి

(బ్రహ్మశ్రీ

బులుసు పాపయ్యశాస్త్రి గారి

సవరింపఁబడి)

అనకాపల్లి: సూర్యముద్రాయంత్రమున ముద్రింపించి
గ్రంథకర్తచే ప్రకటింపఁబడినది.

1924

కాపీరైటు. వెల రు 0-2-0

శ్రీ

చక్రిశతకము

ఇది

కాశింకోట నివాసులును,

అనకాపల్లి మ్యూనిసిపల్ హైస్కూలు

తెలుఁగు పండితులు నగు

న్యాసావఝ్ఝుల సత్యనారాయణమూర్తిచే

రచింపఁబడి

(బ్రహ్మశ్రీ

బులుసు పాపయ్యశాస్త్రి గారిచే

సవరింపఁబడి)

అనకాపల్లి: సూర్యముద్రాయంత్రమున ముద్రింపించి

గ్రంథకర్తచే ప్రకటింపఁబడినది.

1924

కాపీరైటు] [వెల, రూ 0-2-0

గీ. జీవిత ఖండాల సంశుద్ధి-శీతకరుండు,
గేయచారిత్రుండు నా-రాయణుండు,
చక్రిశతకంబు ప్రచురణా-సల్పకతన
మెచ్చి చిర-జీవిసత్పుత్రు- నిచ్చుఁ జక్రి.

గ్రంథములు వలయువారు,

న్యాసావఝ్ఝుల జానకిరామశర్మ,

కశింకోట.

అని వ్రాసి తెప్పించుకొనవచ్చును.

శ్రీరస్తు.

అవిఘ్నమస్తు.

అస్మద్గురుభ్యోనమః

చక్రిశతకము.

కం. శ్రీగౌరీహృదయేశుల
బాగుగ నే మదిని దలఁచి-భక్తియుతుఁడనై
సాగిలఁబడి నుతియింపుదు
వేగమె రక్షించుకొనుటకు-వేడుచుఁ, జక్రీ. ౧

కం. కలిమిఁ జెలి చనినమార్గము
గలదని కవివరులనుతుల-కై యిగ్గిగ్గన్
లలిఁ జొచ్చుఁ బలుకుచేడియ
దలమునుసాగించుఁ; గృతికిఁ దైకొన, చక్రీ. ౨

కం. గణనాథుని భజియించెద
గుణ మొసఁగఁగ విఘ్నతతిని-గాచి ప్రోవన్
గణముల సొం పొనఁగూర్పఁగఁ
జణాజణాలాడుచును గృతి పొ-సంగఁగఁ, జక్రి. 3

కం. కరి నినుఁ బ్రార్థింపఁగ నా
దరమునఁ గష్టక్రి బాధఁ-దప్పించినశ్రీ
ధర నీ కీకృతి నొసఁగెద
నరమర చేయక గ్రహింపు-మా ధృతిఁ, జక్రి. ౪

కం. శ్రీరాములఁ దలఁచెద నేఁ
గారుణ్యముతోడ నన్నుఁ-గాచుటకొఱకున్
భార మని మదిని దలఁచక
పారకటాక్షంబుఁ జూపు-వసుధను, జక్రి. ౫

క౦. పతితము నా హృదయంబున
పతిభక్తిం, రామ, నిన్ను-ననిశముం గొల్తున్
క్షితిఁ బాపం బనుచు నెంచర
పతికరుణం బ్రోచుచుంట-న్యాయము, చక్రి. ౭

క౦. నీవే జననీజనకులు,
నీవే నామిత్రులంచు-నెంచితి మదిలో,
నీవే నాతోఁబుట్టులు,
నీవే నాదైవ మనుచు-నిత్యము, చక్రి. ౮

క౦. చనవలె నడచిననడకలు
గనవలెఁగద నీదురూపు-కడుధైర్యమునన్
వినవలె నీపలుకులు ధర
మనవలెఁ గద నిన్నుఁ గొలిచి-మానుజుఁడు, చక్రి. ౯

కం. సత్యము పలుకను సరి కద
సత్యం బన నేమొ యెఱుఁగ, సర్వగుణాఢ్యా,
అత్యంతము నామదిలో
నిత్యము,నినుఁ గొల్చుచుందు.నిజముగ,జకీ౹ ౯

కం. మ్రుచ్చిలి వేదంబులు గొని
చెచ్చెర నాసోమకుండు-సింధువుఁ జొరఁగా
నచ్చదువులఁ దెచ్చితివిగ
మచ్చమ వయి యసురఁ జంపి.మహిలోఁ,జకీ౹ ౧౦

కం. చదివిన చదువులు దలఁచినఁ
జదువఁగఁ లేదింపు కైన-సద్గ్రంథంబుల్
చదివినవఱకుం గొంచెపుఁ
జదువులలో నిన్నె జాలఁ జదివితిఁ,జకీ౹. ౧౧

క౦. ఏరా, దశరథుకొమరుఁడ,
రారా,ననుఁ బ్రోచుతు వంను-రంజిలు నుఁటినే
ధీరుఁడ వని నిను నమ్మితి
కారుణ్యముఁ జూపి నన్నుఁ-గావుర,చక్రీ. ౧

కం. రామా యనియెడినామము
నేమానవుఁ డైనఁ గాని-యెఱిఁగిని దలఁపం
గా మాడుఁ బాపపుంజము
లామానవుఁ డొందు స్వర్గ-మారయన్, జక్రీ ౧

కం. ఇడుమలు వచ్చిన రానీ,
విడువరు నీభక్తి నెప్పుడు-విశ్వములో సం
గడి మీఱ నీసుభక్తులు
కడు ధైర్యముతోడ నీపై-కల వని,చక్రీ. ౧౪

కం. విదురుం డిచ్చిన దెయ్యాది॥
మదగజ మెపాటి నీకు-మణు లన్నోసఁగ॥ నా
రదుఁ డేకాసుక లిడా॥ సేఁ
జదివించనికట్న మొద్ది జగతిం॥ జక్రీ. ౧౫

కం. ఇందఱికఁ గానవత్తువె॥
యందఱివలె నేను గాన-యువని న్నీకున్॥
ఎందులకు దాఁగెదవురా
సుందర మగునీమహాస్యుఁ-జూపక॥ చక్రీ. ౧౬

కం. మన్నపుటూహాల నదచుచుఁ
గర్మంబులు భువిని నేను-గడియించితి నే
ధర్మంబులఁ జేయుచు నీ
కర్మంబులఁ బాపుకొనుట-గానను, జక్రీ. ౧౭

కం. ధర్మంబు ధర్మమనియెడి
ధర్మవు పాళ్యంబు నెపుడుఁ దలపోయను గా
ధర్మముఁ జేయుట యది దు
ష్కర్మం, బనిచాల బుద్ధిఁ గొలిపితిఁ, జకీ! ౧౮

కం. నాపాయగుపచ్ఛ్యా స్సైపక
కావట్యముతోఁ దఁ జెఱుపఁగఁ దగదు నితరున్
పాపంబు చేయ వద్దనఁ
గోపరబున నేను వినుగుకొంటిని, జకీ! ౧౯

కం. జలనిధి జాతుల నెవేయ?,
సులభంబవతారముగను త్ర్యోగినటుంచుచు
దలపోసి కూర్మమైతో
కులు మెచ్చఁగ నెత్తితౌ కుధరమును, చకీ! ౨౦

కం. కుటిలపుబుద్ధిని మెలఁగుదుఁ
గటకట! జన్మంబు నాకుఁ-గడతేఱుట నీ
దిట మగుపదవిని బొందుట
యెటులో నా కెవరుదిక్కు-యేమో, చక్రి. ౨౧

కం. కొఱగాని భాషణంబులఁ
జిరకాలము గడపివుచ్చి-చెడిపోకుండన్
హరినామము స్మరియింపుచు
నరనిమిషము మనుట వాసి-యవనిన్, చక్రి. ౨౨

కం. హరినామము స్మరియించిన
హరియించును పాప మనుచు-నార్యులనుటచే
ధర స్మరియించెద నిన్నున్
హరి, హరి, హరి, రామ, రామ, హరి, హరి, చక్రి.

కం. ఎవ్వాఁడు పోసెను జలముల
నవ్వనములవృక్షములకు-నంబయుదరముం
దెవ్వాఁడు పెంచెను శిశువుల
నవ్వానిని నేఁ దలంతు- నాత్మన్ జక్రి. ౧౪

కం. ఎవ్వాఁడు సృజించె జగ మది
యెవ్వనిచేఁ బెంచఁబడెనొ-యిమ్మనుజులు తా
మెవ్వనిఁ దలఁతురొ యిపుడుల
నవ్విష్ణుని నేను దలఁతు- ననయము చక్రి. ౧౫

కం. అర్జునుఁ డణఁచెను కర్ణుని
దుర్జను లగు దుష్టమంత్రి-దుశ్శాసనులన్
సర్దరులు పడఁగ గడగడ
గర్జిత మగు నీకు డాక- గెలుగెక, చక్రి. ౧౬

కం. వానరము వార్ధి దాఁటుట
కాననముఁ బోవుటయును గను ధైర్యమునన్
దానవులం జంపుట యెటు
గా నగు నీదైన మహిమఁ గాకది చక్రీ. ౨౭

కం. సుధ సురల కొఱకుఁ గాదే
విధుంతుదునిశిరముఁ ద్రెళ్ళ వేయుట వారా
న్నిధి మథియించుట వెన్నునఁ
గుధరమ్మును దాల్చుటయును క్షోణీశ జక్రీ. ౨౮

కం. స్మరియింపరు నిను భక్తిన్
స్థిరమతులయి యొక్కగడియ క్షితితలమందున్
వరదుఁడ వయి లోకంబులఁ
గరుణించుటకొఱకు నీవు గల వని చక్రీ.

కం. సుర లెల్ల వడఁక గడగడ
వరఁగ హిరణ్యాక్షుఁ ద్రుంచి- పంతముతోడన్
ద్వారగఁ బ్రపంచము గాచితి
వరాహరూపమున నీవు- వసుధం జక్రి. ౩౧

కం. శ్రీరాములఁ దలఁపరు మా
కేరాములు లే రటంచు- నెలమిని దుష్టుల్:
ఏరాములు లే కుండిన
వీ రందఱు మింటినుండి- వ్రేలిర చక్రి. ౩౨

కం. నారాయణ నినుఁ దలఁచెదఁ
గారుణ్యముతోడ నాదు- కాలుష్యంబు
న్భార మని మదిని దలఁపక
శూరత్వముతోడఁ గావఁ- జూడుమ చక్రి ౩౩

కం. నారాయణ యనునామము
పారాయణసేయుచుండు-వారికి లక్ష్మీ
నారాయణుండు స్వర్గ
ద్వారంబును దెఱచియుంచు- బారుగఁ జక్రీ. 33

కం. శ్రీరాముఁడొసంగుసిరులను
శ్రీరాముఁడు కోరుకొనగ-నిచ్చును వరముల్
శ్రీరాముఁ డొసంగు వరపద
మారాముని మదిని దలఁతు-ననిశము, చక్రీ. 34

కం. నారాయణ. నారాయణ,
నారాయణ, యనుచుఁ దలఁచు-సరతతి ప్రోనేఁ
గూరిమి సలుపుదు నెక్కువ
నేరము తన్నెంచి యున్న- నెంచను జక్రీ. 35

కం. రామా, రామా, యని నే
నేమూలలను వెదకుకొన్న- నెక్కడ లేఁడే
ఏమీ, సర్వము నీవా?
యే మని నీరూపమహిమ- నెంతును? జకీ). ౩౬

కం. ఇదియా నీ దగు రూపము,
వద పద నీదొంగతనము- బయలుపడెనురా,
యిదిగో ని న్నిఁక వదలను,
మదిలో నా కున్న చింత- మానెను, జకీ). ౩౭

కం. నరు లెంత హాస్య మాడిన,
హరి, హరి, యని మ్రొక్కు మందు- హర్షింపక నేఁ
జెఱకునకు వంక పుట్టినఁ
జెఱుచున యాబాలకులీవు- క్షితిలోఁ జకీ). ౩౮

కం. హరినినుఁ దలఁచినతోడనె
దురితంబులు వారయ కుండఁ దొలఁగవలె నీ
పరమహిమచేత, నిండుగు
బురదన్ హరియించునట్లు పొల్పుగఁ, జక్రీ. ౩౯

కం. తనయుఁడు హరిని భజించినఁ
గని శిక్షించెడి హిరణ్య-కశిపుఁ దునుముచున్
మును ప్రహ్లాదునిఁ బ్రోచిన
ఘననరసింహుండ వీవు కదరా, చక్రీ 40

కం. ఏకథలు పుణ్యతమములొ
యేకథలను గౌతమాదు లెపుడు నుతింత్రో
యేకథలు విష్ణుఁ జాటునొ
యాకథలె పఠించుచుండు నన్నయము చక్రీ. ౪౧

కం. ఏచరితలాసంగు శుభములు
ఏచరితల విష్ణుమూర్తి- యెపుడు వసించున్
ఏచరితల మేలొదవునొ
యాచరితలె చదువుచుండు- నాశన్ జక్రి. ౮

కం. కరమొత్తి హరికి మ్రొక్కంగ
దురితమ్ములు మమ్మువిడిచి- దూరమ్మరుగున్
సిరి పెంపుగల్గు నని భూ
సురులనువాక్యంబు వినమె- క్షోణిని జక్రి. ౮౩

కం. కరములు కలిగిన మనుజుఁడు
పరగంగా పూజ చేయ-వలదే హరికిన్
హరికిన్ మ్రొక్కుట గాదా
శిరమున్నందుకు ఫలమ్ము- క్షితిలోఁ జక్రి. ౪౮

కం. హరి నీ కెఱుఁగని శిరమును
హరి నినుఁ బూజింపనట్టి హస్తంబులు శ్రీ
హరి నినుఁ దలఁపని మనమును
మఱి మఱి తలపోసిచూడ మ్రాఁకులు చక్రీ ౪౫

కం. హరి యను రెండక్షరములె
హరియించు నఘమ్ములనుచు నార్యులు సెప్పన్
హరి నెన్నఁడుఁ దలఁపని ము
ష్కరులకుఁ బాపంబు లెట్లు సడలును జక్రీ. ౪౬

కం. దేవాసుర భండనమున
దేవత లారక్కసులను దెగటార్చుట యో
దేవా! నీకృపచేఁ గద
దేవతలకు నీవె ప్రాపు తెలియఁగఁ జక్రీ. ౪౭

కం. ఎన్నెన్ని మొఱ్ఱ లిడినను,
మన్నింపవు నన్ను నీవు-మానసముజనుల్
వెన్నుం డందురు నాపాలిట
నెన్నఁ గవజ్రమయమయ్యె-నేమొకొ చక్రీ. ౧౮

కం. ఒదవును సిరి సంపదలును,
వదలును దుఃఖంబులెల్ల-వసుధస్మరుపకున్,
మది సందియంబు నుంచక,
వదలక నిను దలఁచునేని-పలుమఱు చక్రీ. ౧౯

కం. భూపకుఁడగు బలి యింగ్రిః,
భూవలయంబంతవడఁక- బూనికఁ దఱుమన్,
గావ్రముని నిన్ను వేఁడిన,
దేవేంద్రిన కభయమిచ్చి తివిగద చక్రీ. ౨౦

కం. ఉన్నాఁడా జగదీశుం,
డున్నాఁడా సృష్టికర్త-యుండిన నేఁడీ
ఉన్నాఁ డున్నాఁ డనియెద
రెన్నఁడు కష్టదుటఁ జడఁడ-దేమో చక్రి. గీ౧

కం. లేఁడా దీనుల పాలిటు,
లేఁడా హరిభక్తు లందు-లేఁడా శ్రీశుం,
డేఁడీ కవిజనముల యెడ,
రాఁడా వెనుగలఁడా రేఁగొ-రయమునఁ జక్రి. గీ౨

కం. శాశ్వత మాభార్య ధరన్,
శాశ్వతమా పుత్రబంధు-జనములు తలఁపన్,
శాశ్వతమా యీతనువులు,
విశ్వంబేమిథ్య యండ్రు-విబుధులు చక్రి. గీ౩

కం. చక్కని బాల్యము నందే,
మక్కువ తో దైవభక్తి-మప్పుటవలదా,
మొక్కపుడు వంచకుండిన,
నెక్కుడు మాన్నైన వంచు-టెట్టుల చక్రి. ౧౧

కం. మొదల నినుదెలిసి వేఁడుట?
పిదపను దెలియంగ గోరి-వేఁడుట? పీనన్,
అదిమేలా? ఇదిమేలా?,
మొదటను నుడివినదికాదె-ముఖ్యము చక్రి. ౧౨

కం. కోపము కూడదు నరునకుఁ,
గోపంబది మంచి మంచి-గుణములఁ జెఱుచున్,
కోపమును జంప కుండిన,
బాపంబులు పెరుఁగునందు ప్రాజ్ఞులు చక్రి. ౧౩

కం. విడవలె కోపము మనుజుఁడు,
విడుచుచుఁ బన్నగము పొరను-విడిచిన రీతిన్,
దడయక యిహపరముల లోఁ,
బడయుఁగ వలెనందు సుఖము-ప్రాజ్ఞులు చక్రి. ౫౭

కం. తలఁపక మది దశరథసుతుఁ
గలకాలము మనుటదేల-కాకము రీతిన్
చిలుకల వలె రామాయని
మెలఁగుటగడిదైనమేలు-మేదినిఁ జక్రి. ౫౮

కం. తెలివియు శౌర్యము కీర్తియుఁ
జెలఁగినచో నొక్క పూఁట-సిరి యది చాలున్
గలపొట్ట పోసి కొనుటకు
గలకాలము మనుటలేదా?-కాకముఁ జక్రి. ౫౯

కం. రెండు పదులొక్క మాఱును
భండనమున క్షత్రియులను-బాఱఁదఱుముచున్
జెండితివి కార్తవీర్యుని
వెండియు, భువి పరశురాము-పేరిటఁ జక్రీ. ౬౦

కం. అర్థము స్పర్ధలకొఱకే
వ్యర్థముగా గోష్ఠి గొఱక-వ్యసనము కొఱకే
పార్థుడు కృష్ణునికొఱకే
యర్థియగుట పొట్టకంచు-రార్యులు చక్రీ. ౬౧

కం. తనకున్న నింద్రపదవియుఁ
దనకును లేకున్నలోక-దారిద్ర్యంబే
తనతోనె జగము కలదని
యను వారినె మూఢులందు-రార్యులు చక్రీ ౬౨

కం. వినవలె గురువుల మాటలు
కనవలె మాటాడు ముందు-కడుదూరంబున్
జనవలె పెద్దల త్రోవల
మనవలె ఋణబాధ లేక-మనుజుఁడు చక్రి ౬౩

కం. మితభోజనమ్ము సుఖదము
మితనిద్ర సుఖమ్మొసంగు-మేలొసఁగు నిలన్
మితధన కాంక్షయు నారయ
మితిమేలును నమితికీడు-మేదినిఁ జక్రి. ౬౪

కం. వద్దందురు జారత్వము
వద్దందురు దుష్టమైత్రి-పరికింపంగా
వద్దందురు జూదమ్మున్
వద్దందురు చోరబుద్ధి-నరులకుఁ జక్రి ౬౫

కం. దహనంబును దక మార్పును,
సహనాతీతమగునట్టి;-జ్వరమును మందుల్,
బహుళక్షుధ నాహారము,
మహి నెయ్యది యార్ప నేర్చు-మౌర్ఖ్యము చక్రీ. ౬౬

కం. ఇల్లొకటె కాలు నిప్పున,
కల్లుంగొన నేని చెడును-ఖలుఁడొక్కండే
భల్లూక మొకనినె చంపును
చల్లఁగ కులమెల్ల ఋణము-చంపును జక్రీ. ౬౭

కం. దెబ్బకు నొకఁడే యేడ్చెడు,
దెబ్బలితసకనులముందు- విడిచిన నొకఁడే,
జబ్బొదవిన నొక్కండే,
డబ్బాడిన నల్లరింట-దవదవ చక్రీ. ౬౮

కం. నీటను గడిగిన వస్తువులు,
గాటముగా దేజరిల్లఁ-గలిగిన రీతిన్,
బాటించిన నిను మేమిల,
తేటయగున్ మనముమాకుఁ-దెలియన్ జక్రీ. ౧౯

కం. దశరథునకుఁ దనయుఁడవై,
దశకంఠుని సంహరించి-ధరవేల్పులకున్,
యశమును సుఖము నొసంగితి,
దశరథసుత నిన్నుఁ బొగడఁ-దరమా చక్రీ. ౨౦

కం. పంతములు పలుకవచ్చును,
జంతువు లెంతటివి యయినఁ- జంపఁగవచ్చున్,
గొంతు నులుపవచ్చును నీ,
చింతన మొనరింప భరము- క్షితిలోఁ జక్రీ ౨౧

కం. అనయము నిన్నే తలఁచుచు,
ననిశము నీనామమనెడి- యమృతరసంబున్,
దనియక త్రావెడినరుఁడే,
తనరా నీపదవి వేగ-ఘనుఁడై చక్రి. ౭౨

కం. ఏనరుఁడు నిన్ను దలఁచుచు,
తానే నీవనుచు నీవు- తానేయనుచున్,
మానసమున నినుఁ గాంచునో,
యానరుఁడే కాఁడె తన్మ-యాత్ముఁడు చక్రి ౭౩

కం. శ్యామలము బాల గణపతి,
యీమొదలగు సప్తకోటి- యిలమంత్రములన్,
రామమును మించఁగలవా,
నేమనంతో జపము చేయ- నేర్చినఁ జక్రి. ౭౪

కం. మాతండ్రి కలిమి దలఁచియు,
మాతాత బలంబు నెంచి-మదినుప్పొంగన్,
ఈతనువు ముక్తిఁ జెందునె,
ప్రీతిమెయి న్నిన్నుఁ గొలిచి -వేఁడక చక్రీ. ౭౫

కం. పద్దులు లే కప్పిచ్చుట,
ముద్దులు వద్దన్నచోట-ముఁపించుటయున్
పెద్దలను గేలి సేయుట,
వద్దనెదరు భూమి లోనఁ-బ్రాజ్ఞులు చక్రీ. ౭౬

కం. గురిలేని బ్రహ్మ విద్యయు,
సురపతి లేకుండ నేలు-సురలోకంబున్,
ధర లేక పండు పంటయు,
హరి చింతన లేనిపూజ-వ్యర్థముచక్రీ. ౭౭

కం. పాపమ్ములు సలిపితినో,
తాపము చే రామనిన్నుఁ-దలఁపనయితినో,
పాపపు గాథలు మూఁడెను,
గాపాడుము నాదుతప్పు-గాయుచుఁ జక్రి. ౭౮

కం. ఖలులగు కౌరవు లందఱు,
తలపడి జూదమున భువిని-ధర్మజుఁ గెలువన్,
బలుపార్థుల చేరణమున,
నులిమించినవాఁడ వీవె-నూర్వరఁ జక్రి. ౭౯

కం. కనవలె నీరూపంబును,
వినవలె నీపుణ్యకథలు-వీనుల తోడన్,
మనవలె రామాయనుచును,
తనువుండిన కాలమంత-ధారుణిఁ జక్రి. ౮౦

కం. ద్రౌపదిని బ్రోచె నెవ్వఁడు,
కాపాడు మటంచునేడ్వ-కాకాసురునిఁ,
గాపాడిన వాఁడెవఁడా,
శ్రీపతి యే నాకుదిక్కు-క్షితిలోఁ జక్రీ. ౮౧

కం. ఆపదలు వొడము వేళను,
పాపపు పనులకును మనము-వంగెడి వేళన్,
ఏపగు నీ నామంబే,
దీపము మైలైనతోవఁ-దెలుపఁగఁ జక్రీ. ౮౨

కం. రణమున భార్గవుఁడోడున,
వనమున బెనురాతిబండ-వనితగనగునా,
వనచరుఁడు జలధిదాటునె,
ఘనమగు నీ వలనిశక్తి-గలుగక చక్రీ. ౮౩

కం. శిష్టుల రక్షించుచు మఱి,
దుష్టాత్ముల నణఁచి పుణ్య-దోషఫలంబుల్,
కష్టము తోఁ బంచెదవఁట,
నష్టము లాభమును నీవు-నరులకుఁ జక్రీ. ౮౪

కం. కరిమకరుల చరితముననె,
యరసితి నీ ధర్మమును దయామహిమమ్మున్,
విరిదాఁపఁ దావిదాఁగునె,
కరుణన్నీ రూపుఁజూపు-కాంచెదఁ జక్రీ. ౮౫

కం. పగచే వగచేనైనను,
బెగడొందెడి ప్రాణమందు-ప్రియమునైనన్,
జగదీశుని నినుఁదలఁచినఁ,
దగఁడా మానవుఁడు నీదు-దయఁగనఁ జక్రీ. ౮౬

కం. యోగములానే నెఱుఁగను,
త్యాగము చేనిన్నుఁగాంచ-ధైర్యములేదే,
యాగము లనెన్నఁడెఱుఁగను,
మూగవలె నిన్నుఁదలఁచి-మ్రొక్కుదుఁజక్రీ. ౮౭

కం. అజ్ఞానుఁడపామరుఁడను
సుజ్ఞానుల మహిమఁగనని-శుంఠను నాకున్,
విజ్ఞానము గలిగింపుము,
ప్రజ్ఞానిధినన్నుఁబ్రోవు-వరదాచక్రీ. ౮౮

కం. పరమషిగిన చెల్లెలికిఁ,
తఱిఁగనికామిత మొసంగి-తనివిగొలుపఁగా,
ధరణీతలమున వెలసిన,
హరివౌ బుద్ధుండవందు-రార్యులు చక్రీ. ౮౯

కం. అరచుచును నోటి తోడను,
సురుచిరమగు నీదు పేరు-సొంపొదవంగన్,
తరచంగా రుచిహెచ్చెను,
మరలదు రుచివీడినాదు-మనమోచక్రీ ౯౦

కం. నరుఁడని చులకన చేయక,
పరగినరుచినుండి మనసు-మరలక యుండన్,
తరుణమును మించనీయక,
త్వరగా నీ కరుణ జూపఁ-దగునుర చక్రీ. ౯౧

కం. హరినామము జనులకు నఘ,
హరమగునను శ్రుతులపల్కు-లాలింపంగా,
ధరలో నెవ్వరు చనెదరా,
పరుగున, నీదయకు వారె-పాత్రులు చక్రీ. ౯౨

కం. కాలుఁడు దూతల నంపెడి,
కాలమ్మున గఫము పేరి. కంఠముఁగప్పన్,
దూలుచు శ్రమ నినుఁబిలువఁగ,
వీలగునో కాదో యిపుడె-పిలుతును జక్రీ. ౬౯

కం. వేలాపలు పలుకులు ధరఁ,
గాలం బేరీతి నాకుఁ-గడపినఁగానీ,
కాలము తీఱెడికటినను,
గాలుని చేఁజిక్కకుండఁ-గావుముచక్రీ. ౭౦

కం. యమలోకబాధవినవి,
భ్రమఁజెందెడు నాదు మనము-బాగోయోగో,
సుమినిను శరణముఁజొచ్చితి,
క్షమియింపుము ముక్తినొసఁగి-కావుము చక్రీ ౭౧

కం. రతనమ్ముల నిమ్మంటిన,
వితయుఁగు కామ్యార్థమేమి-వేడితినొక్కో,
కుతిలపడఁ జేయఁ జూచిన,
క్షితిలో నీతోడఁ దగవు-సిద్ధము చక్రీ. ౯౬

కం. గుహుఁ డెట్టి పాత్రత చుట్టము,
రహిమీఱఁగ శబరి యెంత-పాత్రమొ నీకుఁ,
అహహా; వీరేమట్టల?
సహచరుఁడను నేనుగాన?-స్వామీ, చక్రీ. ౯౭

కం. అయ్యాయనొ, బాబోయనొ,
తియ్యని మాటలను ధరను-దేనెలొలుకఁగాఁ,
జయ్యనఁ బ్రార్థింపుచు నీ,
నెయ్యము సాధించుటెట్లొ-నేర్చితిఁ జక్రీ. ౯౮

కం. కరివరదా, దామోదర,
సురరక్షక, నీలకాయ - సోమక వైరీ,
సాభుగ్గణ సంహారా,
నరసింహా, నన్నుఁగావ - న్యాయము, చక్రి. ౯౯

కం. స్థలపతి మ్లేఛ్ఛుఁడు కాఁగాఁ,
నిలయంగా జాతులన్ని - కాంచి కరుణతోఁ,
జెలఁగెడి మ్లేఛ్ఛుల నణఁపఁగ,
నిలఁగల్క్యవతార మెత్తు - దెన్నఁగఁ, చక్రి. ౧౦౦

శ్రీధర, కేశవ, నరహరి,
మాధవ, కృష్ణా, ముకుంద, - మధుసూదనుఁడా,
భూధర, సంకర్షణ, శౌరి
నాథా, ననుఁగావుమయ్య - నగధర, చక్రి. ౧౦౧

కం. మెప్పును బడయంగా నేఁ,
జెప్పెడి శతకంబుగాదు-చెప్పెద వినుమా,
యిప్పనికి బూనఁగోరుట,
తప్పకనీ దయను వడయ-ధరలోఁ, జక్రీ. ౧౦౨

కం. కృతులంచుఁగవులొసంగిరి,
పతకములనియిడిరినీకు-బహుభాగ్యయుతుల్,
కృతియో పతకమొ యెఱుఁగను,
శతమానము కట్నమనుచుఁ-జదివితిఁ, జక్రీ. ౧౦౩

కం. అనిశంబు నాదు శతకము,
వినినను జదివినను వారియ-భీతులు తొలఁగున్
ధనవృద్ధిధాన్యవృద్ధియు
ఘనపుత్రికపౌత్రివృద్ధి-గలుగును, జక్రీ. ౧౦౪

కం. శ్రీవత్సస గోత్రుఁడ, న్యా,
సావర్ఝుల వంశభవుఁడ-జగ్గయసుతుఁడన్
గావుము ననుదయతోడను
దేవా, సత్యాభి ఘుండ-దెలతుం, జక్రి. ౧౦౫

సంపూర్ణము.

ఏతద్గ్రంథ కర్తృ విరచితమే.

"అమూల్యరత్నము."

మైరావణ కథననుసరించి వ్రాసిన నవ్యకము (Novelette). అచ్చులోనున్నది.

వసంతయామినీస్వప్నము— షేక్స్పియరు మహాకవికృతమయిన— ఏమిడ్సమ్మర్ నైట్సు డ్రీమ్ అనునాటకము ననుసరించి వ్రాసిన మనోహరమయిన తెనుఁగు నాటకము. భాషసలక్షణ మయినను మిక్కిలి సులభము, మధురము. వెల రు0-12-0

ఈపుస్తకములు వలయువారు అనకాపల్లి, సూర్యముద్రాలయమునకు వ్రాసినఁ బడయగలరు.

చక్రీశతకము

13659